నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15, మార్చి 2026
పేజీలు:4



# ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర

- 'ఉపాధి' కోసం పోరాటాలతో కాపాడుకుందాం
- కూలీల ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలి
- పెండింగ్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి
- ఈ నెల 16న ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

2





# పవిత్ర రంజాన్ పరస్పర ప్రేమ సోదర భావానికి ప్రతీక

## ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ మాసంను పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముస్లిం మిగతా 2లో..

# మైనర్లకు మత్తు పదార్థాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

- ఎస్పీ డా.శబరీష్ (ఐపీఎస్)

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-మార్చి 14:**



మైనర్ బాలురులకు వ్యాపారస్తులు మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్య నేరం అని ఎస్పీ డా. శబరీష్., ఐపీఎస్. అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని 18 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి వ్యాపారస్తులు సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపులపై జిలా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలు, కళాశాలల సమీపంలోని కిరాణా షాపులు, టీ స్టాల్స్, మిగతా 2లో..





## ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు

# కేంద్ర ప్రభుత్వం కుట్ర

**సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-మార్చి 14 :**

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఈ పథకాన్ని పోరాటాలతో కాపాడుకోవాలని, కూలీలకు నష్టం చేసే ఫోటో క్యాప్చర్ వెంటనే రద్దు చేయాలని. పెండింగ్‌లో ఉన్న కూలీని తక్షణమే ఇవ్వాలని. ఈ నెల 16న ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు సదాశివపేట మండలం పెద్దాపూర్ నాగ్సన్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సిపిఎం పార్టీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కుట్రలు పెద్ద ఎత్తున చేస్తుందని అన్నారు ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



వార వారం చెల్లించవలసిన కూలీ డబ్బులు ఆరువారాలైన డబ్బులు చెల్లించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పని దినాలు పెంచుతున్నమని ప్రగల్బల్ పలుకుతుందని అన్నారు బడ్జెట్లో నిధులు తగ్గించి ఏరకంగా పని దినాలు పెంచుతారని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయింపు ఉండేదని. విబి జి రామ్ జి చట్టం తేవడంతో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధుల కేటాయింపు ఉండాలని రాష్ట్రాల మీద పెద్ద ఎత్తున భారం వేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలోనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16న సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు ఎస్ రమేష్ గౌడ్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ పరస్పర ప్రేమ, సోదర భావానికి ప్రతీక



(మొదటి పేజీ తరువాయి)

సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, పలువురికి రంజాన్ తోఫా అందజేశారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సానుభూతి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారంతో సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మైనారిటీల సంక్షే



మం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ముస్లిం మత పెద్దలు అఫ్జాలుద్దీన్, రహీం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని

# జయప్రదం చేయండి

- ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 14:**



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గస్థాయి సమావేశం మార్చి 22 న నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఆరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఏం చేయాలని కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందని ఆరు మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు ఏ ఏ సమస్యలు ఉన్నాయో చర్చించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరై రాబోయే రోజుల్లో కార్యాచరణకు ఏ ఏ అంశాలపై ముందుకు సాగాలని సూచిస్తే మంచిదని ఆయన కోరారు. గ్రామీణ వైద్యులందరూ సంఘాలకు అతీతంగా సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాల కైనా సిద్ధం కావాలని కోరారు.

# మైనర్లకు మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా నేరం



(మొదటి పేజీ తరువాయి)

పాన్ షాపులు ఇతర దుకాణాలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా విద్యార్థులకు హానికరమైన వస్తువుల విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు. షాపు యజమానులకు సూచనలు చేస్తూ, COTPA Act–2003 ప్రకారం సెక్షన్ 6(A) ప్రకారం 18 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నేరమని తెలిపారు. అలాగే సెక్షన్ 6(B) ప్రకారం పాఠశాలలు విద్యాసంస్థల నుండి 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయడం చట్ట విరుద్ధమని, JJ act –2015 సెక్షన్ 77 ప్రకారం 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష ₹1,00,000 వరకు జరిమానా ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా NDPS Act–1985 ప్రకారం మాదకద్రవ్యాలు (డ్రగ్స్) విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగం చేయడం తీవ్రమైన నేరమని తెలిపారు. అలాంటి కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే షాపు యజమానులు తమ దుకాణాల వద్ద "18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయరాదు" అనే బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని దుకాణాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థులను మాదకద్రవ్యాలు ఇతర చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలలు కళాశాలల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, పొగాకు ఉత్పత్తుల విక్రయం జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఎక్కడికి వెళుతున్నారు అనే విషయాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లలు చెడు అలవాట్లకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజం కలిసి బాధ్యత తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.

# విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మెదడుకు పదను పెట్టాలి





- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మెదడుకు పదును పెట్టి సొంతంగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం కొత్తకోట మండలంలోని రాయిణిపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెండు స్మార్ట్ టెలివిజన్లను ప్రారంభించి స్మార్ట్ క్లాసులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మెదడుకు పదును పెట్టి సొంతంగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం పిల్లలు ఏవైనా సందేహాలు అడిగినప్పుడు వారిని ప్రోత్సహించి వారి సందేహాలు అన్ని నివృత్తి చేయాలన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని చదువులో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనను శ్రద్ధగా వింటూ ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు. మంచి లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో పాటు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్ అందించడం వంటి సౌకర్యాలు ఉంటాయన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 76 మంది విద్యార్థులు ఉన్న రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య వచ్చే విద్యా సంవత్సరం 100కు చేరితే పాఠశాలకు కావాల్సిన అదనపు తరగతి గదులు సహా ఇతర సౌకర్యాలను కల్పించేందుకు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఈఓ కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# నకిలీ కలుపు మందుతో వరి పంటకు నష్టం

- వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించిన బాధితుడు

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 14:**

నకిలీ కలుపు మందు పిచికారి చేయడంతో వరి పంటకు నష్టం వాటిల్లిన ఘటన జిల్లా పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితులు శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోడా తండాకు చెందిన రైతు బోడ రామ్ సింగ్ తనకున్న 5 ఎకరాల పొలంలో వరి పంట వేశాడు. కలుపు నివారణ నిమిత్తం తాజాగా మహబూబాబాద్ లోని శ్రీ రాజరాజేశ్వరి ఎరువుల దుకాణంలో కలుపు మందు కొనుగోలు చేసి ఐదు ఎకరాల్లో పిచికారీ చేశాడు. కలుపు నివారణ జరగకపోగా వరి గింజ పోసుకునే దశలోనే పూర్తిగా ఎండిపోయింది. నకిలీ కలుపు మందు పిచికారి చేయడం వల్ల రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. తనకు జరిగిన అన్యాయంపై తగు న్యాయం చేయాలని డిసిఐసి చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ... లైసెన్స్ లేని దుకాణదారులు లేదా డీలర్ల వద్ద పురుగు మందులు కొనుగోలు చేయకూడదన్నారు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు తప్పకుండా తీసుకోవాలని, పురుగు మందు డబ్బాపై లేబుల్ ఉందో లేదో గమనించాలన్నారు. లేబుల్ లేనివాటిని కొనుగోలు చేయవద్దని, లేబుల్‌తో పాటు సీసాపై ప్రకటించిన పేరు, మందు శాతం, పరిమాణం, విష ప్రభావాన్ని సంబంధించిన సూచనలు, పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గమనించాలన్నారు. బాధిత రైతుకు నష్టపరిహారం కంపెనీ నుండి అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.





# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ సునీతారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్యాడి పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి బాలాజీ, సీఐ లు రాంబాబు, రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షలో జిల్లాలోని బకాయి పడ్డ మిల్లర్ల జాబితాను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లర్లకు కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద అప్పగించగా వారు తిరిగి బియ్యం రూపేనా ప్రభుత్వానికి అప్పగించకుండా ధాన్యం దుర్వినియోగం చేసిన మిల్లర్లపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ హెచ్చరించారు.





# నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలి

- సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 14:**





సమాజానికి దిశానిర్దేశం చేసే నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అందరూ కృషి చేయాలని ప్రముఖ సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ అన్నారు. చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గరుగు బావి వద్ద కొనసాగుతున్న జాతీయస్థాయి ఆహ్వానిత తెలుగు నాటిక పోటీలు ముగిసాయి. గుంటూరు కట్రపాడు కు చెందిన ఉషోదయ కళానికేతన్ సంస్థ ప్రదర్శించిన 'మంచి మనుషులు' నాటికకు ప్రథమ బహుమతి రాగా, హైదరాబాద్ స్వర్ణ సూర్య డ్రామా లవర్స్ సంస్థ ప్రదర్శించిన 'స్త్రీ మాత్రే నమః ' నాటిక ద్వితీయ బహుమతి సాధించింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ నాటక రంగాన్ని బతికించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు నాటికలు దోహదపడతాయని తెలిపారు. ఒత్తిడితో కూడుకున్న జీవితాలకు నాటికలు చూడటం వల్ల ఉపశమనం కలుగుతుందని తెలిపారు. కాగా చివరి రోజు ప్రదర్శించిన 'మమ్మల్ని బతకనివ్వండి' నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. కాసర్ల శ్యామ్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చైతన్య కళా సమాఖ్య అధ్యక్షుడు మన్నూరు ఉమ, ప్రధాన కార్యదర్శి ఎస్. పినాకపాణి, అసోసియేట్ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, ప్రతినిధులు లింగాల వెంకటనారాయణ గౌడ్, సర్వి వెంకన్న, లేగల వెంకట్ రెడ్డి బుదారపు శ్రీనివాస్, మాచర్ల వెంకన్న, గడల శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, కళాభిమానులు పాల్గొన్నారు.



# లింగాపూర్‌ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

- సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు

నారాయణఖేడ్, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-మార్చి 14:

నారాయణఖేడ్ మండలంలో లింగాపూర్ గ్రామంలో సర్పంచ్‌గా గెలుపొంది మూడు నెలలు కావస్తున్న నేను చేసిన పనులను వివ రిస్తూ మండలంలోని ఆదర్శ గ్రామపంచాయతీగా లింగాపూర్ పంచాయతీని తీర్చిదిద్ద డమే నా లక్ష్యమని గ్రామపంచాయతీ సర్పంచ్ పేర్కొ న్నారు సర్పంచ్‌గా ఎన్నికైన అనంతర ము గ్రామంలో చెత్తాచెదారం తీసుకెళ్లే ట్రాక్టర్ రిపేర్ డోజర్ రిపేర్ మజీద్ నుండి శ్రీశైలం ఇంటి వరకు నాలుగు నల్లలు ఏర్పాటు వెంకటేశ్వర మందిరం దగ్గర వాటర్ ట్యాంక్ మరమ్మ తులు తంబాలకు విద్యుత్ లైట్లు ఏర్పాట్లు ముకుంద శ్రీనివాస్ నుండి వడ్ల అంజయ్య ఇంటి వరకు పైప్ లైన్ నల్ల పిటింగ్ గద్దె నిర్మించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు అదేవిధంగా రసీదు ఇంటి నుండి కుమ్మరి గల్లి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు పల్లె కాడి రాజు ఇంటి నుండి నారా నర్సింలు ఇంటి వరకు నిర్మాణం చేయించినట్లు ఆమె తెలిపారు కృష్ణ దాస్ మహారాజ్ గుడి దగ్గర మట్టి మొరం లో వేయించినట్లు తెలిపారు డోజర్ కుంట కట్టమీద రోడ్డుమీద అంగన్వాడి సెంటర్ దగ్గర హనుమాన్ టెంపుల్ దగ్గర మట్టి పనులు చేయించామని సర్పంచ్ రుక్మిణి హన్మండ్లు తెలిపారు గ్రామంలోని చేతిపంప్ బోరు మరమ్మతులు అన్ని మంది రాల వద్ద పరిశుభ్రం చేస్తూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేసినట్లు పేర్కొన్నారు రైతు వేదిక వద్ద దగ్గర పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా చేయడం జరిగిందన్నారు పాఠశాల ఆవరణలో బోర్ వేయించి కొత్త మోటర్ ఏర్పాటు చేసి పైప్ లైన్ ద్వారా జరుగు తుందన్నారు దుర్గామాత మందిరం చోటా సిసి రోడ్డు వేయించడం జరిగింది అన్నారు నారా బసవరాజు ఇంటి నుండి తమ్మలి గలెమ్మ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రామంలో గ్రామ సమైక్య భవనము నిర్మిస్తున్నట్లు తెలిపారు గ్రామపంచాయతీ లో వివిధ రకాల మర్మత్ పండ్లను చేయడం జరిగిందన్నారు గ్రామపంచాయతీ దగ్గర గులాబీ మొక్కలు వేయించడం జరిగింది అన్నారు అంగన్వాడి భవనం మరమ్మతులు చేయించినట్లు రెండు సింగిల్ పంపు రిపేర్ చేశారు అక్కడక్కడా వాల్ రిపేర్లు చేసుశారు తెలిపారు ప్రతి నెల గ్రామపంచాయతీ కార్యాలయంలో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని రుక్మిణి హన్మండ్లు పేర్కొన్నారు గ్రామంలోని వివిధ మందిరాల వద్ద డోజర్ తో శుభ్రం చేయించి మట్టిమరం వేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఆమె తెలి పారు మూడు నెలల్లో చేపట్టినట్లు వివరించారు నారాయ ణఖేడ్ మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు ఎంపీ సురేష్ సెట్ కార్ ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి ఇద్దరి ఆశీస్సులతో గ్రామంలో వివిధ రకాల పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరు సహకరించా లని ఆమె కోరారు గ్రామస్తులందరూ సహకరిస్తే లింగాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేసేందుకు తనవంతు కృషి చేస్తానని మరోసారి పేర్కొన్నారు ఆదర్శ గ్రామపంచాయతీగా చేయడానికి ఎంపీ ఎమ్మెల్యే ఇద్దరి ఆశీస్సులు మా లింగాపూర్ గ్రామానికి తప్పకుండా ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి అండ దండాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ తెలిపారు.





# జనహృదయనేత సీనన్నకు కన్నీటి వీడ్కోలు

- జనసంద్రంలా మారిన అమ్మపల్లి
- పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున తరలివచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు
- పాడె మోసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్):

పెద్దమందడి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, అమ్మపల్లి మాజీ సర్పంచ్ జనహృదయనేత విట్టా శ్రీనివాసరెడ్డి అంత్యక్రియలు శనివారం తన స్వగ్రా మంలో అశేష జన వాహిని మధ్య శోకాతప్త హృద యాలతో ముగిశాయి. గత పది రోజుల క్రితం బ్రెయి న్ స్ట్రోక్ తో అపస్మారక స్థితికి చేరి హైదరాబాద్ లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన విషయం విధితమే... శని వారం తన స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిలు హాజరై శ్రీనివాసరెడ్డి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘ టించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి పాడే మో శారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల ర వీంద్రనాథ్ రెడ్డితో పాటు వివిధ సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు హాజరయ్యారు. వనపర్తి ని యోజకవర్గంలోని వివిధ మండలాల పరిధిలోగల గ్రా మాల నుండి రాజకీయ పార్టీలకు అతీతంగా రాజ కీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అ ధికారులు, జర్నలిస్టులు హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు.

